

## పూలను పూజించే ఏకైక పండగ బతుకమ్మ

3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం । 28 । సెప్టెంబరు । 2025 । పేజీలు 5



# మంజీరా వరద... నిండా మునిగిన రైతు

3





### నీటిలో మునిగిన శివాలయం

**నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామ శివారులోని మంజీరా తీరా ప్రాంతంలో ఉన్న శివాలయం నీట మునిగింది.సింగూర్ ప్రాజెక్ట్ నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చడంతో నది ఒడ్డున్న ఉన్న శివాలయం పూర్తిగా నీట మునిగింది.ఆభారీ వరద ప్రవాహంతో గుడి గంట మొగుతుందని గ్రామస్థులు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27
బీబీపేట మండల కేంద్రంలోతెలంగాణ జాతిపిత కీ.శే, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110వ జయంతిని పద్మశాలి సంఘం వారు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సిరిగాద బాలరాజు మరియు చందుపట్ల శ్రీహరి చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు పద్మశాలి సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చేందర్ మాట్లాడుతూ బాపూజీ గారు బహుజనుల ఆశాజ్యోతి, రాజకీయ మంత్రి పదవులను సైతం త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించి అనేక పోరాటాలు చేసిన వీరుడు, అందరికీ ఆదర్శమూర్తి అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో భాగస్వాములు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ రవీందర్, సభ్యులు చింతకింది వేణు, చిలుక భాస్కర్, మామిడాల రమేష్, చింత లింగం, బోడ శ్రీనివాస్ , సకినాల సూర్యకాంతం మరియు అవధూత విటల్ పాల్గొన్నారు.

## రాజంపేటలో బతుకమ్మ సంబరాలు



రాజంపేట సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలో శనివారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చుకొని దేవుడిని పూజిస్తూ శాంతి, సుభిక్షం కోసం ప్రార్థించారు. ఆటపాటలతో సందడి చేసిన ఈ వేడుకల్లో మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ప్రత్యేకంగా మార్చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



రామారెడ్డి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం రంగంపేట గ్రామంలో రామారెడ్డి మండల మాజీ జడ్పిటిసి, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి,ధరణి మమత కు సీఎంఆర్ఎఫ్ 60 వేల రూపాయల చెక్కు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27
లలితా దేవిగా దర్శన మిచ్చిన దుర్గామాత బీబీపేట మండల కేంద్రంలో ఘనంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. శనివారం లలిత దేవి అవతారంలో మాతను దర్శనం చేసుకున్న భక్తులు. శనివారం కౌండిన్య దుర్గా సేవా సమితి వారి ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు చేయడం జరిగింది. అనంతరం అన్నద ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, మరియు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు మండల ప్రజలు పాల్గొన్నారు.



# అటవీ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

**-డిప్యూటీ అటవీ శాఖ అధికారి రవి కుమార్**



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మండల డిప్యూటీ అటవీ శాఖ అధికారి రవికుమార్ తెలిపారు. శనివారం తాండూర్ గ్రామంలోని అటవీ భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతుండడంతో సంఘటన స్థలాన్ని సిబ్బందితో వెళ్లి పనులను నిలిపివేశారు.ఈ సందర్భంగా వారు తాండూర్ గ్రామానికి చెందిన వడ్ల శివరాములు అనే వ్యక్తి గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఓ బండరాయికి రంగులు వేసి జెండా పాతి,అక్రమంగా దర్గా నిర్మాణం చేపట్టడానికి ఇసుక,సుత్తే రాళ్లు సమకూర్చడంతో సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది అక్కడికి వెళ్లి,ఆక్రమణకు గురైన స్థలంలో గల రాయికి రంగులు వేసి దాన్ని తుడ్చివేశారు.అటవీ అధికారుల రాకను గమనించిన సదరు వ్యక్తి అక్కడి నుండి పారిపోయినట్లు సమాచారం.అక్కడ ఉన్న ఇసుక,సుత్తే రాళ్లను నాగిరెడ్డిపేట్ అటవీశాఖ కార్యాలయానికి తరలించారు.అటవీ భూమిని ఆక్రమణ చేపట్టి ఎవరైనా నిర్మాణాలు చేపడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట సిబ్బంది నవీన్ కుమార్ ఉన్నారు.

## మస్కట్లో భారత రాయబారిని కలిసిన బల్ల ఆంజనేయులు



రాజంపేట సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) ఒమన్ రాజధాని మస్కట్లో భారత రాయబారి గోదావరి వెంకట శ్రీనివాసరావును తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఎన్నారై బల్ల ఆంజనేయులు (అనిల్) కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మస్కట్లో నిర్వహించిన తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగ సంబరాల్లో భారత రాయబారిని బల్ల ఆంజనేయులు, బల్ల శ్రీనివాస్, బల్ల సాయి తేజలు కలిసి పలకరించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాయబారి మాట్లాడుతూ %-% భారత్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు, వీసా మోసాలు, ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలు, ఇతర ఇబ్బందులు తలెత్తినప్పుడు రాయబార కార్యాలయం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. తాను ఎల్లప్పుడూ భారతీయుల పక్షాన నిలిచి న్యాయం జరిగేలా కృషి చేస్తానని బల్ల కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## దుర్గామాత ఉత్సవాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి శనివారం లలితదేవి అవతారంలో మాతాను దర్శనం చేసుకున్న భక్తులు శనివారం దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో కుంకుమార్చనలు పూజలు చేయడం జరిగింది అనంతరం ఎట్టి కార్యక్రమంలో మార్కెట్ దుర్గామాత సేవాసం కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు దుర్గామాత సేవా సమితి కమిటీ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల పద్మశాలి నూతన కార్యవర్గం



పాల్వంచ .సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) పద్మశాలి సంఘం నూతన కార్య వర్గాన్ని పాల్వంచ మండల అధ్యక్షత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగాకుచని శేఖర్. ప్రధాన కార్యదర్శి కోడూరి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు ఇంజాపూర్ నరహరి.అంకం రామకృష్ణ. అంకం రామచంద్రం. కోశాధికారి ఆడెపు లక్ష్మణ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


## బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి



గాంధారి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో శనివారం రోజు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ గాంధీ కొండలక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి బండి రాజు మాట్లాడుతూ "స్వచ్ఛమైన ప్రజానాయకుడు అయిన బాపూజీ ఆస్తులపై ఆశలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం మాత్రమే కృషి చేశారు. బీసీలకు రాజ్యాధికార ప్రాప్తి కలిగినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవాళ్లమవుతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి తానాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, మాజీ సర్పంచ్ సంజు యాదవ్, మాజీఎంపీటీసీలు తూర్పు రాజు, పత్తి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్ద బూరి సత్యం, స్థానిక ఎస్ఐ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు లైని రమేష్, సంఘని బాలయ్య, బస శంకర్, శ్రీరామ కమిటీ చైర్మన్ ఎనుగందుల మహేష్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, సిందే నితిన్, బిజెపి నాయకులు సాయిబాబా, శ్రీకాంత్, సంఘ సభ్యులు మామిడి శ్రీనివాస్, తాటిపాముల సత్యం, ఎనుగందుల నందం శ్రీనివాస్, చిట్యాల శ్రీహరి, సామల శేఖర్, తాటిపాముల శివ, కోరండ్ల నాగభూషణం, కొమ్మల సత్యం, తలకొక్కడ శంకర్, క్యాతం కృష్ణ, సంతోష్, కామిని శంకర్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లలితా దేవి అవతారంలో లక్ష్మమ్మ తల్లి

గాంధారి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)
గాంధారి శ్రీ శ్రీ శ్రీ లక్ష్మమ్మ దేవి ఆలయంలో శనివారం లలితా దేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కుంకుమార్చన, కడయ్ పాశం ప్రసాదం, దుపా దీప నైవేద్యాలు స్వీకరించారు. కర్పూరహారతితో ఘనంగా ముగిసిన ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు అమ్మ తీర్థ ప్రసాదాలను స్వీకరించి ముక్తి, ఆశీర్వాదాలు పొందారు.ఆలయ నిర్వాహకులు, మాజీ ఏఎంసీ చైర్మన్, గాంధారి ప్రెసిడెంట్ స్టేట్ లాభానా సమాజ్ తెలంగాణ తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ "దసరా నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి రోజు ప్రత్యేక అలంకరణతో అమ్మవారిని దర్శించుకోవడం భక్తులకు అదృష్టం. ఈ పవిత్ర సందర్భాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని అమ్మ ఆశీర్వాదాలు పొందగలరని" అన్నారు.



# రైతుల నిండా ముంచిన మంజీరా నది వరద



-ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి):

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గత నెల రోజులుగా మంజీరా నదికి వరద ఉధృతి కొనసాగుతూ ఉండడంతో నాగిరెడ్డిపేట మండలంలో మంజీరా పరీవాహక ప్రాంత రైతులను మంజీరా నది నిండా ముంచిందని రైతులు వాపోతున్నారు.సింగూరు ప్రాజెక్ట్ నుంచి శుక్రవారం దిగువకు ఒక లక్ష క్యూసెక్కుల వరద నీరు విడుదల చేయడంతో వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా వర్షం వల్ల పంటచేలలో నీరు నిలిచి కళ్ళ ముందే పంటలు పాడయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా, బ్యాక్ వాటర్ లో మునిగి మిగిలిపోయిన పొలాల్లో ఉన్న పంటలకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో సుమారు 12 గ్రామాల్లో 3000 ఎకరాల వరి పంటలు నీట మునిగాయని రైతులు వాపోతున్నారు.ఆరు కాలం కష్టపడి పండించిన పంట చివరి దశలో ఉన్న తరుణంలో వరద నీరు వచ్చి పంట పొలాల్లో చేరడంతో మళ్ళీ నీటమునిగాయని ,సుమారు నెల రోజుల నుంచి పంట పొలాల్లో వరద నీరు ఉండడంతో భారీ నష్టం వాటిలిందని ప్రభుత్వం స్పందించి వరద నీరు పంట పొలాలకు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని,ఇప్పటికైనా బ్యాక్ వాటర్ లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## పూలను పూజించే ఏకైక పండగ బతుకమ్మ

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 27. (ప్రజాజ్యోతి)

శనివారం జిల్లా అధికార యంత్రాంగం ఐడిఓసిలో అధికారికంగా బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళల ఉద్యోగినిలతో బతుకమ్మ ఆడి ఉత్సవాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ఈ పండుగను కలెక్టరేట్ లో అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులతో వైభవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎంతో పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఈ పండుగలో పాల్గొన్నారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా మహిళా ఉద్యోగులు, తెలంగాణ గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఎల్ఓసి అందజేత



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.

కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన గజ్జెల విజయలక్ష్మి హార్ట్ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరగా, స్థానిక నాయకులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకోరావడం తో ఎల్ఓ సి 2లక్షలు అందజేశారు. పేదవారైనా వారికి చికిత్స కొరకు 2,00,000 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి హైదరాబాద్ లోని నివాసంలో కుటుంబ సభ్యుడు శ్రీనివాస్ ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## వైద్య సేవలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ అరవింద్, డాక్టర్ సుశాంత్ ఆధ్వర్యంలో విజయవంతంగా చేపట్టారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నుండి ప్రత్యేకంగా తొమ్మిది మంది వైద్యులు వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించారు. వీరిలో డాక్టర్ రమ్య, డాక్టర్ రాజేష్, డాక్టర్ జైన్, డాక్టర్ అక్షయ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ గౌతమి, డాక్టర్ సయ్యద్ అయేషా కాద్రి, డాక్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.వైద్యులు ప్రజల ఆరోగ్య సమస్యలను శ్రద్ధగా పరిశీలించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కొన్ని క్లిష్టమైన కేసులను గుర్తించి, మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేశారు.ఈ హెల్త్ క్యాంపులో మొత్తం 821 మంది రోగులు వైద్య సేవలు పొందారు. అందులో మహిళలు 677 మంది, పురుషులు 144 మంది ఉన్నారు. అంతేకాక, 26 మంది రోగులను హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి హెల్త్ క్యాంపులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. వైద్యులను ఏర్పాటు చేసిన ఆరోగ్య శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## జక్రాన్‌పల్లి చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్,27(ప్రజా జ్యోతి) జులై నెల రాత్రి పుట నల్లగుట్ట తండాలో గుడి దొంగతనం, 17.09.2025 తేదీ సికింద్రాపూర్ గ్రామంలో ఇంటి దొంగతనం కేసుల్లో అనుమానితుడిగా జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన కోనేటి నరేష్ ఏ రాజు25, ఎరుకల కులం వృత్తిరీత్యా కూలి పని చేసుకుంటాడు. అతనిని అరెస్టు చేశామని జక్రంపల్లి ఎస్సై ప్రకటనలో తెలిపారు.సందర్భంగా ఎస్సై అందించిన వివరాల ప్రకారం జక్రాన్‌పల్లి బస్‌స్టాండ్ వద్ద పట్రోలింగ్ సమయంలో అతన్ని అనుమానాస్పదంగా గమనించి బ్యాగ్ తనిఖీచేయగా, అతని దగ్గర ఇనుపరాడ్ కనిపించడంతో ఆరా తీయగా,నేరాలను ఒప్పుకున్నాడనీ, అతని వద్ద నుండి 9 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించామని ప్రకటనలో తెలిపారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి)

నిజామాబాదు రూరల్ సిరికొండ మండల కేంద్రంలో

ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ. ఎమ్మెల్యే ఆదేశంతో కాంగ్రెస్ నాయకులు 2 లక్షల 65 వేల రూపాయల చెక్కులను 11 మంది బాధితులకు పంపిణీ చేశామని నాయకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే భూపతిరెడ్డికి బాధితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకుడు దేగం సాయన్న, ఓ బి సి మండల అధ్యక్షుడు గ్యామ శోభన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, మండల మైనార్టీ సెల్ ఆసిఫ్, గ్రామ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ ఎదురుగట్ల రామస్వామి గౌడ్, సిరికొండ రమేష్, జి ప్రేమ్, కొలిపాక రాజు, కాంగ్రెస్ నాయకులు బాధితులు పాల్గొన్నారు.



## తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ సంస్థ అడ్వైజరీ గా కె రవీందర్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27(ప్రజా జ్యోతి)

డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. రవీందర్ రెడ్డిని తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ సంస్థ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమించగా, నేషనల్ గ్రీన్ క్రాప్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ డబ్ల్యూ. జి. ప్రసన్నకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం రాష్ట్రంలోని పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, అడవుల ప్రాముఖ్యత వంటి అంశాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం జరిగింది. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి, అధ్యాపకులు ప్రొఫెసర్ కె. రవీందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## వాడి వేడిగా తూంపల్లి సొసైటీ మహాజన సభ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27(ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలం తుంపల్లి గ్రామంలో శనివారం తుంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను అధ్యక్షులు రాములు నాయక్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. సభలో గత ఆర్థిక సంవత్సరంలో సంఘం చేపట్టిన కార్యాకలాపాలు, వార్షిక నివేదిక, జమాకర్చులు, వ్యాపార ఖాతాలను చదివి వినిపించారు. ప్రారంభంలో కార్యదర్శి దేవీలాల్ రైతుల సమక్షంలో జమాకర్చులను వివరించారు. అనంతరం కొందరు రైతులు అడిగిన ప్రశ్నలకు సొసైటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ సమాధానాలు అందించారు. సమావేశంలో కొంత మంది రైతులు రుణమాఫీకు సంబంధించిన ఆవేదన వ్యక్తం చేశారు. వారు రుణమాఫీ ఇప్పటికీ అందకపోవడం పట్ల తాము నిరాశ చెందుతున్నామని తెలిపారు. సొసైటీ ఉపాధ్యాయులు మొహమ్మద్ అబ్బాస్ రైతు రుణమాఫీ కోసం అవసరమైన చర్యలు తీసుకుని, ప్రభుత్వ దృష్టికి అందిస్తాము. రైతులు ఎవరూ అధైర్యపడవద్దు, ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని అన్నారు.ఈ సభలో కార్యవర్గ సభ్యులు, కార్యదర్శి దేవీలాల్, స్టాఫ్ అసిస్టెంట్ నరేష్, మహిపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐబిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చందర్ నాయక్

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27(ప్రజా జ్యోతి)

నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ ఆదేశాల మేరకు మలోత్ చందర్ నాయక్ ని జిల్లా ఏ ఐ బి ఎస్ ఎస్ కార్యవర్గ సభ్యుడిగా నియమించిన సందర్భంగా ఆయనకు నియమిత పత్రం శనివారం అందజేశారు. ఈ నియామకం ద్వారా మలోత్ చందర్ నాయక్ స్థానిక కార్యకలాపాలు, పార్టీ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడంలో బాధ్యత వహించనున్నారనీ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27(ప్రజా జ్యోతి)

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగించి, సమాజంలో సేవలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని సంఘం నాయకులు తెలిపారు. బాపూజీని, మంత్రి పదవిని వదిలినా మహోన్నత వ్యక్తిగా గుర్తుచేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ వేడుకలో సంఘం అధ్యక్షులు దాసరి మారుతి, ఉపాధ్యక్షులు లోకం ఆనంద్, సభ్యులు దాసరి మురళి, కామని కిరణ్, భోజన్న, గంగాధర్, గోస్కొండ గంగాధర్, దండు గంగాధర్, దేవయ్య, రాజలింగం, వెంగల రాంచందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ను కలిసిన రాథోడ్ రాజశేఖర్

మాక్లూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

ఏ ఐ బి ఎస్ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ ను నిజామాబాద్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రాథోడ్ రాజశేఖర్ హైదరాబాద్ లో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బంజారా జాతి అభ్యున్నతి కొరకు యువత ముందుండాలని కోరుతూ తనను నిజామాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. జిల్లా యూత్ గౌరవ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ ఉన్నారు.

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పరామర్శ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి)
పలువురు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్.నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ అందాన్. మద్దె గారి రాజ పండర్ కుటుంబాన్ని, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్, రాజేందర్ గౌడ్, దిగంబర్, రాజేశ్వర్, రాము, సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జెడ్పీటీసీ ఎస్టీ జనరల్, ఎంపీపీ బీసీ మహిళ

### 23 గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు ఇవే

ఇందల్వాయి,( ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్, 27
ఇందల్వాయి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఎస్టి జనరల్ 5,ఎస్టి మహిళ 5,ఎస్సీ జనరల్ 1,ఎస్సీ మహిళ 1,బిసి జనరల్ 5,బీసీ మహిళ 3, వన్ రిజర్వుడు 3,రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ ఖరారు చేశారు.

### ఎంపీటీసీ రిజర్వేషన్లు ఇవే..

ఇందల్వాయి మండలానికి సంబంధించిన 11 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు దీనిలో ఎస్టి మహిళ 1,ఎస్టి జనరల్ 1,ఎస్సీ జనరల్ 1,బీసీ జనరల్ 3,బీసీ మహిళ 2, అన్ రిజర్వుడు జనరల్ 2, అన్ రిజర్వ్ మహిళ 1, రిజర్వేషన్లను ఖరారు చేశారు. దీంతో గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం మొదలైంది.రిజర్వేషన్లు ఇలా ప్రకటించారో లేదో గ్రామాలలో రాజకీయం రసవత్తరంగా మారింది.

## విద్యుత్ షాక్ తో బాలుడి మృతి

మాక్లూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)
విద్యుత్ షాక్ తో బాలుడు మృతి చెందిన ఘటన మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు వెళితే.. మామిడిపల్లి గ్రామానికి చెందిన చింత అభినయ్ (15 స') శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తండ్రి చింత ప్రవీణ్ రెడ్డి తో కలిసి పొలంలో నీరు పెట్టడానికి వెళ్ళాడు. కరెంట్ మోటర్ ఆఫ్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు వైరు తగిలి అక్కడికక్కడే కిందపడ్డాడు. బంధువుల సహాయంతో నిజామాబాద్ ప్రైవేట్ హాస్పిటలకు తరలించగా వైద్యులు అభినయ్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా శోభాయాత్ర

రెంజల్, సెప్టెంబర్ 27 ( ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో శనివారం అమ్మవారి ఉత్సవమూర్తి శోభయాత్ర ను ఘనంగా నిర్వహించారు. మహిళల మంగళహారతులు, బాజా భజంత్రీలు, అమ్మవారి మాలాధారణ చేసిన స్వాములు నృత్యాలతో అమ్మవారి యొక్క శోభయాత్రను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ శోభాయాత్ర గ్రామంలోని ప్రధానా వీధుల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద ఎత్తున మహిళలు, పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ హెడ్ క్వాటర్స్ యందు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం దుర్గా పరమేశ్వరి మాత మందిరము యందు ఏర్పాట్లలో భాగముగా లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణ సందర్భముగా



అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య పాల్గొనడం జరిగింది. వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆదనపు డీసీపీ ( ఏఆర్ ) రామచంద్రరావు , నిజామాబాద్ ఏసీపి శ్రీ రాజా వెంకట్ రెడ్డి , సి టి సి ఏ సి పి శ్రీ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం , స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ( అడ్మిన్ ) తిరుపతి ( వెల్ఫేర్ ) సతీష్ ( హోమ్ గార్డ్) వినోద్ ( ట్రాఫిక్ ) మరియు పోలీస్ హెడ్ క్వార్టర్ సిబ్బంది మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు సి.సి.ఆర్.బి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది , హోమ్ గార్డ్స్ విభాగము, రేంజ్ కార్యాలయం సిబ్బంది , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

### డి శ్రీనివాస్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



నిజాంబాద్ రూరల్: సెప్టెంబర్,27 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ప్రదేశ్ కమిటీ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ జయంతి సందర్భంగా నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల దళపతి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రాన్ని నిజాంబాద్ జిల్లాలో ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత డి శ్రీనివాస్ దేని కొనియాడారు. అనంతరం వినాయక నగర్ లో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్బంగా పూల మాల వేసి నివాళులు అర్పించి తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎలా పోరదు అన్న విషయాన్నీ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కొనియాడారు. అయన ఆశయాలను ప్రతి ఒక్క పౌరుడు ఆచరిస్తూ ముందుకు సాగాలి అని కొనియాడారు. కార్యక్రమం లో డీసీసీ జిల్లా అధ్యక్షులు మనలా మోహన్ రెడ్డి,ఎఎంసి చైర్మన్ ముప్పా గంగాధర్,డిచిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ యాదగిరి నాయక్, పద్మశాలి నగర అధ్యక్షులు పెంటూ దత్తాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి)
ప్రతి కార్మికుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా, వారి హక్కులను కాపాడడానికి ఎంతో కృషి చేస్తుందని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి చాట స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెండవ మహాసభల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని కార్మికులకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక కర్షక పార్టీ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ముందుకువెళ్తున్నమన్నారు. 200 కోట్ల మహిళలు బస్సులలో ప్రయాణించారని, 6800 కోట్లు మహిళ్ళకు మిగిలిపోయాని గుర్తు చేశారు.సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలాచూస్తామన్నారు.ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ల సంఘం అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డిమాట్లాడుతూ..మార్కెట్ లో కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు. సిర్ప లింగం ఆధ్వర్యంలో కళ ప్రదర్శన ఆకట్టుకుంది. మార్కెట్ హామాలీ దడువాయి చాటా స్వీకర్ వర్కర్లకు గుర్తింపు కార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథి సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు, మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి విలాస్, వరంగల్ మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జనగామ జిల్లా మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజీ వేణుమామల మార్కెట్ అధ్యక్షులు కృష్ణ జనగామ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు యాకూబ్.

## స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం



రెంజల్, సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి ) : రెంజల్ మండలం నీలా క్యాంప్ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్ పై క్లుప్తంగా చర్చించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు క్యాతం యోగేష్ మాట్లాడుతూ వార్డ్ మెంబర్ తో సహా సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసే విభేదాలకు తావివ్వకుండా కలిసికట్టుగా గెలిపించుకునే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు చేర్చి అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోయ సాంబశివరావు, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, జనరల్ సెక్రటరీ గాండ్ల ప్రసాద్, వడ్డెన్న, సంగం శ్రీనివాస్, యోగేష్, అంజయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## లలితా దేవి యజ్ఞ హోమం

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం హుస్సేనగర్ గ్రామంలోని శ్రీ మహా జ్ఞాన సరస్వతి దేవాలయంలో శనివారం ఆధ్యాత్మిక పరాకాష్టతో లలితా దేవి యజ్ఞ హోమం ఘనంగా నిర్వహించారు.ప్రధాన ఆలయ అర్చకులు ప్రమోద్ తేజశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా లలిత సహస్రనామ పఠనం కూడా జరిగింది.



ఈ హోమ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు ఘనంగా పాల్గొని, ఆధ్యాత్మిక ఉత్సాహం, భక్తి భావనతో మునిగారు. హోమంలో దేవి పూజ, మంత్రపఠనం, ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. భక్తులు సమష్టిగా ప్రార్థిస్తూ, దేవి లలితా రూపం ద్వారా సౌభాగ్యం, శాంతి, ధర్మసంకల్పం పొందే విధంగా ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.ప్రాంగణం శుభ్రంగా అలంకరించబడింది. భక్తులు, మహిళా, పురుషులు సమూహాలుగా హాజరై, ప్రతీక్షణంలో దేవి ప్రార్థనలతో వాతావరణాన్ని పవిత్రంగా తీర్చిదిద్దారు. ఈ విధంగా, లలితా దేవి యజ్ఞ హోమం గ్రామానికి ఆధ్యాత్మిక వెలుగును ప్రసరించింది.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీ అమలు చేయండి

## ఒప్పందం ప్రకారం సమ్మె కాలం జీతం వెంటనే విడుదల చెయ్యాలి

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అడిషనల్ స్టేట్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ



**రామారెడ్డి (ప్రజా జ్యోతి)**
ప్రజపాలన లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సేవలు అందించి కనీసం వేతనాలు లేని విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురి అవుతున్న, మానసిక కుంగిపోతు విధి నిర్వహించన లో ఇప్పటి వరకు పని భారం తో, రోడ్ ప్రమాదం లో 182 మంది ఉద్యోగులు చనిపోయారు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. ప్రజా పాలనా ఇందిరామ్మ రాజ్యం లో శ్రీ గౌరవ ముఖ్య మంత్రి ఉద్యోగులకు న్యాయం చేస్తాని హన్మకొండ లో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కానీసం వారి సమస్యల మాట్లాడే సౌభాగ్యం కలగక పోవడం బాధాకరం అన్నారు విద్యా శాఖ మంత్రి వుండి తన విద్యాశాఖలో పని చేస్తూ శ్రమందోపిడికి గురి అవుతున్న పట్టించుకోకపోవడం బాధాకరం.



### టీపీపీసీ హెూదా హన్మకొండలో హామీ..!

రెండు ఏండ్ల కితం గత ప్రభుత్వంలో అన్ని జిల్లా కేంద్రలలో సమ్మె సమయంలో సరిగా సెప్టెంబర్ 13.2023 రోజున ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాడు టి. పి. సి. సి,హెూదా లో హన్మకొండ ఏకాశిల పార్క్ సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దత్తు తెలుపు తమ సమస్యలు ఘటిలం అయినవి కావు మీ న్యాయమైన డిమాండ్స్ మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన వంద రోజులు ప్రజా దర్బార్ లో సంఘ నాయకులను కోర్చుపెటి జీవో ఇస్తాను అని మాట ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలలు గడుస్తున్న కనీసం ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు అని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అన్ని జిల్లా కేంద్రం లో హామీ ఇచ్చిన ప్రస్తుతం పట్టించు కోవడం లేదన్నారు.

### ఉద్యోగుల నియామకం..!

తెలంగాణా విద్యా శాఖ సమగ్ర శిక్ష లో 15 సంవత్సరాలనుండి విద్యా హక్కు చట్టం ప్రకారం వివిధ హెూదా లో రాష్ట్ర వ్యాప్తంగా టీచింగ్, నాన్ టీచింగ్ 19600 మంది కాంట్రాక్టు పద్ధతి పనిచేస్తున్న తాము రోస్టర్ కం మెరిట్ పద్ధతిన పరీక్ష , ఇంటర్వ్యూల ద్వారా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నియామకం జరిగింది అన్నారు. తెలంగాణ రాక ముందు ఆంధ్ర వలస పాలనలో కాంట్రాక్టు కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకం జరిగింది.ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం వస్తే రెగ్యులర్ అవుతాము తాము సైతం తెలంగాణలో ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర సాధన పాలొన్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే 100 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రులు ఇచ్చిన హామీ అమలు చేస్తారని అని ఆశ పడి గెల్పిస్తే సమస్య అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నోసార్లుఎమ్మెల్యేలకు ,ఎంపీలకుఎమ్మెల్సీలకు ,మంత్రులకు కలిసి విన్నవించిన సమస్య పరిష్కరించడంతో గత కొన్ని 10నెలల క్రితం ఒక నెల సమ్మె చేస్తే ప్రభుత్వం ఒప్పంద ప్రకారం ఇచ్చిన హామీని అలాగే ఉండిపోయిందని, కనీసం సమ్మె కాల జీతం కూడా ఇవ్వలేదు .

### ప్రజా పాలన లో పట్టించు కోరా..??

రాష్ట్ర ప్రజల సంక్షేమం అంటే ఉచిత పథకలేనా.!
ఏండ్లు తరబడి వెట్టి చాకిరీ చేస్తున్నా ఉద్యోగులు గుర్తుకు రావడం లేదా.పోనీ మీది ఓట్లు రాజకీయం అయితే. మేము మాతో పాటు మా కుటుంబ బంధువుల, సన్నిహితుల తో ఓటు వేపిస్తిమి కదా. ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యో గులు కన్న కాంట్రాక్టు ఉద్యోగగులు ఎక్కువ పని చేస్తారు అన్నా విషయాలు మీకు తెలియనిదా? విద్యశాఖలో కీలకంగా పనిచేస్తూ కనీస వేతనాలు లేకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగులు మరణించిన చిల్లి గవ్వచెల్లించకపోవడం వెట్టి చాకిరి నిదర్శనం కాంట్రాక్ట్ ఉద్యోగులు. కావున సమాజం ఆత్మ గౌరవంతో బతకల్లన్న, కుటుంబని పోషించాలన్న పనికి తగిన వేతనం కావాలి. గౌరవ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు సమాన పని కి సమాన వేతనం ఇవ్వాలి.పంజాబ్ ,హర్యానా,మహారాష్ట్ర, సిక్కిం ,అస్సాం జమ్మూ %ఽ%కాశ్మీర్ లాంటి ఇతర రాష్ట్రాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించారు కావున ఈ ప్రజ పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చెయ్యాలి అని కోరుతున్నాము.

### వివిధ స్థాయిలో పని చేస్తున్నా ఉద్యోగులు..!

ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల బడి బాట లో పాల్గొని విద్యార్థుల నమోదు చెయ్యడం. బడి బయట లేకుండా సర్వే చేసి పాఠశాల్లో చేర్పించడం. పాఠశాలలో వసతుల పరిశీలన భౌతిక వసతుకు పైన సమగ్ర వివరాలు ప్రభుత్వనికి పంపడం, ప్రభుత్వం విద్యా పథకాలు అమలు చెయ్యడం ఉచిత దుస్తువులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నన భోజన పర్యవేక్షణ, బిల్స్ చెయ్యడం, విద్యార్థుల సంబందించిన అన్ని ఆన్లైన్ వర్క్ చెయ్యడం, కళ విద్యా వ్యాయమ విద్యా వర్క్ ఎడ్యుకేషన్ ఇలా చాలా రకాల సేవలు అందిస్తున్నారు.డిపిఓ, అర్బన్ రెసిడెన్సిల్ స్కూల్, కస్తూరిభా గాంధీ పాఠశాల, మండలం విద్యా వనరుల కేంద్రం, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాలలో ఇలా రాష్ట్ర వ్యాప్తంగా టీచింగ్ నాన్-టీచింగ్ 19600 మంది ఉద్యోగులు పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలకు, అనాథ పిల్లకు, వివిధ కారణాలతో బడి మనిన పిల్లల విద్యా, స్త్రీ విద్యా అభివృద్ధి పని చేస్తూ సంపూర్ణ అక్షరాస్యత కై పాటు పడుతున్నారు.



### సమగ్ర శిక్ష ఉద్యోగపట్ల సీఎం అసహనం..!

జరుగుతున్నాఅన్యాయం, సమస్య పట్ల ని కొన్ని ఏండ్లు తరబడి పోరాటం చేస్తుంటే ఇది ప్రతి పక్షాల కుట్ర ని చెప్పడం బాధాకరం.
డొక్కు కాలినప్పుడు ఆకలి అంటే అరుపు ఇలా అవుతుంది. ఎవ్వరో చెప్తే వినేవాళ్ళు తాము కాదు అన్నారు.

### సమ్మె ఒప్పందం అమలు చెయ్యాలి....!

10 నెలల క్రితం సమ్మె చేసింపుడు ఉద్యోగులతో డూప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నానం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రణాళిక వైస్ చెర్మెన్ చిన్న రెడ్డి మరియు అధికారులు సమ్మె విరమణ ఒప్పందం ప్రకారం న్యాయం చెయ్యండి.

### ప్రధాన డిమాండ్స్...!

1.సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి.అప్పటివరకు వెంటనే పే స్కేలు అమలు చేయాలి
2.ప్రభుత్వ ఉద్యోగాల్లో 20% వెయిటేజ్ ఇవ్వాలి
3.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి.